నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
14 ఆగస్టు 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# రైల్వేలో పారామెడికల్ పోస్టులు

**ఇంటర్, డిగ్రీ, జీఎన్ఎం, డిప్లొమా, పీజీ ఉత్తీర్ణులై చక్కటి ఉద్యోగం కోసం చూస్తున్నారా? మంచి జీతభత్యాలు, భద్రమైన కొలువులు. వీటన్నిటి సమాహారమే రైల్వే మంత్రిత్వ శాఖ ఇటీవల విడుదల చేసిన పారా మెడికల్ పోస్టులు. ఈప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా....**




**సికింద్రాబాద్ ఆర్‌ఆర్‌బీ పరిధిలో ఖాళీల సంఖ్య:** 79

- వీటిలో హెల్త్ అండ్ మలేరియా ఇన్‌స్పెక్టర్, ల్యాబొరేటరీ అసిస్టెంట్, ఫార్మసిస్ట్, రేడియోగ్రాఫర్ ఎక్స్‌రే టెక్నీషియన్, నర్సింగ్ సూపరింటెండెంట్ పోస్టులు ఉన్నాయి.
- **పోస్టులు:** డైటీషియన్, నర్సింగ్ సూపరింటెండెంట్, ఆడియాలజిస్ట్ అండ్ స్పీచ్ థెరపిస్ట్, డెంటల్ హైజినిస్ట్, డయాలసిస్ టెక్నీషియన్, ల్యాబొరేటరీ సూపరింటెండెంట్, ఫిజియోథెరపిస్ట్, అక్యుపేషనల్ థెరపిస్ట్, క్యాథ్ ల్యాబొరేటరీ టెక్నీషియన్, స్పీచ్ థెరపిస్ట్, కార్డియాక్ టెక్నీషియన్, ఆప్టోమెట్రిస్ట్, ఈసీజీ టెక్నీషియన్, ల్యాబొరేటరీ అసిస్టెంట్, ఫీల్డ్ వర్కర్ తదితరాలు

**అర్హతలు:**

- నర్సింగ్ సూపరింటెండెంట్ పోస్టులకు బీఎస్సీ (నర్సింగ్) లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత. హెల్త్ అండ్ మలేరియా ఇన్‌స్పెక్టర్ పోస్టులకు బీఎస్సీలో కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టు లేదా ఆప్షనల్ సబ్జెక్టుగా ఉత్తీర్ణత. ఏడాది వ్యవధిగల హెల్త్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ కోర్సు సర్టిఫికెట్ కలిగి ఉండాలి. ఆప్టోమెట్రీ పోస్టులకు బీఎస్సీ ఆప్టోమెట్రీ ఉత్తీర్ణత. మిగిలిన పోస్టులకు వేర్వేరు అర్హతలు ఉన్నాయి. వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
- **ఎంపిక:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ), సర్టిఫికెట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా ఎంపిక చేస్తారు.

**సీబీటీ:**

- ప్రొఫెషనల్ ఎబిలిటీ–70, జనరల్ అవేర్‌నెస్–10, జనరల్ అర్థమెటిక్, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్–10, జనరల్ సైన్స్–10 ప్రశ్నల చొప్పున ఇస్తారు.
- మొత్తం 100 ప్రశ్నలు, 100 మార్కులు ఇస్తారు.
- పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ ఉంది. ప్రతి తప్పు జవాబుకు 1/3 మార్కులు కోత విధిస్తారు.
- పరీక్ష కాలవ్యవధి 90 నిమిషాలు

**ఆర్‌ఆర్‌బీ రీజియన్లు**

అహ్మదాబాద్, చెన్నై, ముజఫర్‌పూర్, అజ్మీర్, గోరఖ్‌పూర్, పట్నా, బెంగళూరు, గువాహటి, ప్రయాగ్‌రాజ్, భోపాల్, జమ్మూ–శ్రీనగర్, రాంచీ, భువనేశ్వర్, కోల్‌కతా, సికింద్రాబాద్, బిలాస్‌పూర్, మాల్దా, సిలిగురి, ముంబై, తిరువనంతపురం

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** సెప్టెంబర్ 16
**వెబ్‌సైట్:** https://rrbthiruvananthapuram.gov.in

SEPTEMBER 16